www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక


VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 296 | సోమవారం, 23 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 296 | MONDAY, MARCH 23, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## నేటి నుంచి 'వాహన్' పోర్టల్

- తొలుత గ్రేటర్ హైదరాబాద్‌లో సేవలు
- సమస్యలతో సతాయిస్తున్న 'సారథి'..

2 లో..



## 2029లో మళ్లీ మాదే అధికారం

రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే నా తపన. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 28 నెలల్లోనే రూ.1.40 లక్షల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశాం. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం ప్రతినెలా రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే.. మేం ప్రతినెలా రూ.5500 కోట్ల చొప్పున వెచ్చించాం. దేశంలోనే అత్యధికంగా వరి పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉంది.

- సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఎలాంటి వివక్షా లేదు
- గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకూ సమానంగా నిధులిచ్చాం
- పదేళ్లలో కొడంగల్‌కు ఎన్ని ఇచ్చారో చర్చ పెడదామా!
- 2029లోనూ అధికారం మాదే.. ఎవరు అడ్డుకున్నా ఆగదు
- సిద్దిపేటలో గెలిచే కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి
- రైతులు వరే కాదు.. అన్ని పంటలనూ సాగుచేయాలి
- 50 లక్షల టన్నులకు మించి ధాన్యాన్ని కేంద్రం కొనట్లేదు
- తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపవద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన టీచర్లున్నారు
- రామగుండం ఎరువులను పూర్తిగా తెలంగాణ రైతులే వినియోగించుకునే అవకాశం ఇవ్వాలి
- నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభంలో సీఎం రేవంత్

సిద్దిపేట, (వార్త వేదిక సూర్య)-మార్చి 22: ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై తనకు ఎలాంటి వివక్షా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో చూస్తానన్నారు. వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్‌కు ఎన్ని నిధులిచ్చారో, తాము అధికారంలోకి వచ్చాక గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకు ఎన్ని నిధులిచ్చామో చర్చిద్దాం రావాలని సవాల్ చేశారు. "పదేళ్లు ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. పదేళ్లు మమ్మల్ని ఆశీర్వదిస్తారు. ఎవరు అడ్డుకున్నా ఆగదు. 2029లో మళ్లీ మాదే అధికారం" అని ప్రకటించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో నిర్మించిన మిగతా 2లో..



## రైతు భరోసా నిధులు విడుదల

- ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల
- తొలివిడత 70 లక్షల మంది ఖాతాల్లో జమ కానున్న
- సిద్దిపేటలో గెలిచిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి
- నర్మెట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- పామాయిల్ ఫ్యాక్టరీని కొడంగల్‌లోనూ నిర్మించండి
- మంత్రి తుమ్మలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

2 లో..





## నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

- 25 నుంచి పద్దులపై చర్చించనున్న అసెంబ్లీ
- రెండు బిల్లులను ప్రవేశపెట్టనున్న సర్కారు

6 లో..



## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ కీలక భేటీ

- ఢిల్లీలో కేంద్ర మంత్రులతో ప్రధాని మోదీ సమీక్ష
- పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో ఇంధన కొరతపై ప్రధాని సమీక్ష
- నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష

2 లో..

## టీడీఆర్ వినియోగానికి కొత్త మార్గదర్శకాలు


- ఆరంతస్తులు దాటితే హైరైజ్
- 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు వర్తింపు
- హైరైజ్ భవన నిబంధనల్లో కీలక మార్పులు
- 10-20 అంతస్తుల వరకూ 3శాతం.. 20 పైన 5శాతం టీడీఆర్ తప్పనిసరి
- టీడీఆర్ వినియోగానికి కొత్త మార్గదర్శకాలు విడుదల

2 లో..



## హార్ముజ్‌ను తెరవండి

- లేదంటే పవర్ ప్లాంట్లను ధ్వంసం చేస్తాం
- ఇరాన్‌కు 48 గంటల డెడ్‌లైన్..
- ఇజ్రాయెల్ అణు పరిశోధన కేంద్రంపై దాడులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- హార్ముజ్‌ను పూర్తిగా మూసేస్తాం
- దాడి చేస్తే దీటుగా జవాబు: ఇరాన్



వాషింగ్టన్: యుద్ధాన్ని ముగించే అవకాశాల్ని పరిశీలిస్తున్నట్లు ప్రకటించిన మరునాడే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. 48 గంటల్లోగా హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్తు ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. 'హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవడానికి ఇరాన్‌కు ఇది సరైన సమయం' అని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. టెహ్రాన్‌కు మంగళవారం ఉదయం 5.14 గంటల (భారత కాలమాన ప్రకారం) వరకు సమయం ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఇరాన్ తమ హెచ్చరికలను పట్టించుకోకుండా 48 గంటల్లో హార్ముజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని అతి పెద్ద విద్యుత్తు ప్లాంట్ ధ్వంసంతో పని ప్రారంభించి మొత్తం ప్లాంట్లను తుడిచిపెట్టేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ అల్టిమేటంపై ఇరాన్ మిలిటరీ స్పందించింది. ట్రంప్ తమ విద్యుత్తు ప్లాంట్లపై దాడి చేస్తే ఈ ప్రాంతంలోని అమెరికాకు చెందిన అన్ని ఇంధన, సాంకేతిక, ఉప్పునీటి శుద్ధి మౌలిక సదుపాయాలు లక్ష్యంగా తాము దాడి చేస్తామని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖైతమ్ అల్-అన్బియా తెలిపింది. అలాగే హార్ముజ్‌ను పూర్తిగా మూసివేస్తామని, ప్లాంట్లను తిరిగి నిర్మించేంత వరకు మళ్లీ తెరువబోమని హెచ్చరించింది. అయితే అంతకుముందు శత్రుదేశాలకు చెందిన నౌకలు తప్ప మిగిలిన అన్నింటినీ హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించడానికి అనుమతి ఇస్తున్నట్లు ఇరాన్ తెలిపింది. అంతర్జాతీయ సముద్ర మిగతా 2లో..



## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను

2 లో..

- రాజకీయ భవిష్యత్తుపై ఈ నెల 25న నిర్ణయం
- కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

సంపుటి: 1 సంచిక: 296 వార్త వేదిక సూర్య || సోమవారం, 23 మార్చి, 2026 ||

# 2029లో మళ్లీ మాదే అధికారం





(మొదటి పేజీ తరువాయి)

పామాయిల్ కర్మాగారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దీంతోపాటు రూ.50 కోట్లతో ఏర్పాటు చేయనున్న రిఫైనరీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. ఈ నియోజకవర్గంలో ఒకే కుటుంబం వారికి అవకాశం కల్పిస్తున్నారని, మార్పు చేస్తే మంచి జరుగుతుందో లేదో చూడండని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించే బాధ్యతను మంత్రులు దామోదర రాజనర్సింహకు, వివేక్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటపై తమకు ఎలాంటి వివక్ష లేదని, అధికారులు కూడా నిధుల విషయంలో పూర్తిగా సహకరించాలని అన్నారు. వివక్ష ఉంటే ఇక్కడ పామాయిల్ ఫ్యాక్టరీని కట్టించేవాళ్లం కాదని, దానిని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడినని చెప్పారు. ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం ఫ్యాక్టరీ కట్టలేదని, రైతుల కోసం నిర్మించామని స్పష్టం చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండలేవని సీఎం రేవంత్ అన్నారు. రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే తన తపన అని చెప్పారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 28 నెలల్లోనే రూ.లక్షా 40 వేల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం ప్రతినెలా రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే.. తాము 28నెలల్లో ప్రతినెలా రూ.5500 కోట్ల చొప్పున రైతు సంక్షేమం కోసం వెచ్చించామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం పేర్కొన్నారు. కానీ, వరిపంట సాగు చేయడం వల్ల రైతులకు ఆశించిన లాభాలు ఉండవని, పంట మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వరి ఒక్కటే కాకుండా అన్ని రకాల పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహిస్తామన్నారు. రైతులు పండించే ప్రత్యామ్నాయ పంటలకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 3లక్షల ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, దీనిని 10లక్షల ఎకరాలకు తీసుకెళ్తామని ప్రకటించారు. ఇతర దేశాల నుంచి నిత్యావసరాలను దిగుమతి చేసుకునే పరిస్థితి లేకుండా ఇక్కడి అవసరాలను ఇక్కడే తీర్చుకునేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. 'ప్రతి పంటనూ లాభసాటిగా మార్చడమేబంగారు తెలంగాణ' అని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వానికి అంకాపూర్ గ్రామ రైతులే ఆదర్శమని సీఎం అన్నారు. అక్కడి రైతులు మిగిలిన వారికి విభిన్నంగా పసుపు పండించి ఆర్థికంగా బలోపేతమయ్యారని చెప్పారు. ఇక రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, వీరి సంఖ్యను కోటికి పెంచేలా కృషి చేస్తామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలని, వారి కోసం ఎక్కడి నుంచైనా నిధులు తెస్తానని, ఇప్పటికే రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని, నిష్ణాతులైన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని చెప్పారు. ఇంజనీరింగ్, డాక్టర్ చదువుల కంటే పాలిటెక్నిక్, ఐటీఐ చదివిన వారికి ఉద్యోగాలు త్వరగా వస్తున్నాయని, అందుకే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్య బోధన చేయిస్తున్నామని వివరించారు. దేశాల మధ్య జరిగే యుద్ధం వల్ల యూరియా, ఎరువుల కొరత వచ్చే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అందుకే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలోని ఎరువులను పూర్తిగా తెలంగాణలోని రైతులకే వినియోగించుకునేలా కేంద్రం ప్రకటన చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రుల సహకారం అవసరమన్నారు. వారు ప్రధాని మోదీని కలిసి దీనిపై చర్చించాలన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విషయాల్లో సమన్వయంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పెద్దరైతు పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, రైతు బిడ్డగా, రైతుల కళ్లలో ఆనందం కోసమే రేవంత్‌రెడ్డి తపిస్తుంటారని చెప్పారు. కొంతమంది అధికారం కోసం గోతికాడి నక్కల్లా చూస్తున్నారని, వారికి రైతులే తగిన బుద్ధి చెబుతారన్నారు. యూరియా కొరత సమయంలో రైతుల బాధలు, వారి చెప్పులు చూసి సంతోషపడిన ఘనత ప్రతిపక్ష పార్టీలదని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కారుకూతలు మానుకోవాలన్నారు. తెల్లకాగితాన్ని నల్లగా మార్చడం తప్ప పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో బీఆర్ఎస్ పాత్ర ఏమీ లేదన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ కీలక భేటీ

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులపై ప్రధాని నరేంద్ర మోదీ సీనియర్ మంత్రులతో చర్చించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పురి, సర్బానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై మంత్రులతో ప్రధాని మోదీ చర్చించారు. గ్యాస్, పెట్రోల్ , ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ప్రధాని, సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని ఇప్పటికే ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు మరోవైపు గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపులను పెంచింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ (PNG) సరఫరాను పెంచేందుకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తులను 10 రోజులలోపు పరిష్కరించాలని పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (PESO) ఆదేశించింది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, పీఎన్‌జీకి మారాలని పట్టణ, నగరాల్లోని వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులకు సూచించింది. అటు ఎల్పీజీకి సంబంధించి ఇప్పటికే పునరుద్ధరించిన 20 శాతానికి అదనంగా మార్చి 18న మరో 10 శాతం, మార్చి 21న మరో 20 శాతం కేటాయింపులు పెంచారు. ఫలితంగా LPG సరఫరా 50 శాతానికి చేరింది. హోటళ్లు, రెస్టారెంట్లు, డైరీ పరిశ్రమలు, కమ్యూనిటీ కిచెన్‌లు, విద్యా సంస్థలకు సరఫరాలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా డొమెస్టిక్ వంట గ్యాస్ సరఫరా స్థిరంగా ఉందని, ఎక్కడా కొరత లేదని అధికారులు స్పష్టం చేశారు. భయాందోళనలతో చేసే బుకింగ్‌లు కూడా తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం పేర్కొంది.

# రైతు భరోసా నిధులు విడుదల

పేట, (వార్త వేదిక సూర్య)-మార్చి22:
రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఇవాళ ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి రేపు(సోమవారం) నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఈరోజు(ఆదివారం) సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్లు వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

### పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..

ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

### ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### సిద్దిపేటలో గెలిచిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి

వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ పార్టీ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. గెలిచిన కాంగ్రెస్ కు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రైతు భరోసా నిధులు తొలి విడతగా రూ.3,600 కోట్లు విడుదల చేశారు. అనంతరం సీఎం మాట్లాడారు. సిద్దిపేటకు నిధులు భారీగా ఇచ్చా : గత పాలకులు విపక్షనేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారని, తాను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపనని తెలిపారు. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చానని అన్నారు. వివక్ష చూపే వ్యక్తినైతే, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని, ప్రజలు బీఆర్ఎస్‌కు రెండు సార్లు అధికారం ఇచ్చారు, తమకు రెండు సార్లు ఇస్తారని వెల్లడించారు. సిద్దిపేట జిల్లాలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. వరి సాగు విస్తీర్ణాన్ని కేంద్రం సైతం తగ్గించాలని చెప్పిందని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని సీఎం రైతులకు సూచించారు. పామాయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల మనకు రాబోయే రోజుల్లో యూరియా కొరత వచ్చేలా ఉందని సీఎం తెలిపారు. రామగుండం ఫ్యాక్టరీ యూరియా అంతా మనకే దక్కేలా బీజేపీ ఎంపీలు సహకరించాలని కోరారు. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయాలు చేద్దామని, ఎన్నికలు లేనప్పుడు ప్రాంతాల అభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ నేతల గురించి ఆలోచిస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుందని, ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్ష చూపే సీఎంను కాదని తెలిపారు. విపక్షాలు మూసీ పనులను అడ్డుకోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులంతా ముందుకెళ్లాలని రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో ఒక్కో జిల్లా ఒక్కో పంటకు ప్రసిద్ధి అని, తెలంగాణ రాష్ట్రంలో సారవంతమైన భూములున్నాయని, కష్టపడే రైతులు ఉన్నారని తెలిపారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని నిర్ణయించామని, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని, ఒకప్పుడు సౌర విద్యుత్ వ్యాపారం అంబానీ, అదానీ వంటివారు చేసేవారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మహిళలతో సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేయించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టామని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా పెడుతున్నామని వివరించారు. ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనుకంజ వేయటం లేదన్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని తెలిపారు. వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని, రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. సిద్దిపేట నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తా. గత పాలకులు ప్రతిపక్ష నేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చాను. వివక్ష చూపే వ్యక్తినే అయితే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. ప్రజలు రెండుసార్లు మీకు అధికారం ఇచ్చారు. రెండుసార్లు మాకు ఇస్తారు.- రేవంత్ రెడ్డి, సీఎం

### తెలంగాణ పునర్నిర్మాణంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర

తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వాసవీ అమ్మవారి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, అందుకు సంబంధించి శాసనసభ సమావేశాలు ముగిసేలోగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన శ్రీ వాసవీ మహాశక్తి మహోత్సవంలో ముఖ్యమంత్రి గారు పాల్గొని ప్రసంగించారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆర్యవైశ్యులు వెన్నెముక లాంటి వారు. తెలంగాణ పునర్నిర్మాణంలోనే కాకుండా సంస్కృతి, ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుంది. మీ ఆలోచనలే ప్రజా ప్రభుత్వం. ఆర్యవైశ్యుల గుర్తింపు విషయంలో ఎలాంటి భంగం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఈ మహోత్సవంలో వాసవీ సామూహిక పారాయణం గిన్నిస్ బుక్ రికార్డు సాధించడం మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నా. ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుంది.

## టీడీఆర్ వినియోగానికి కొత్త మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 22:

హై-రైజ్ భవనాల్లో టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్-బదలాయించదగిన అభివృద్ధి హక్కులు) వినియోగానికి సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. పట్టణాభివృద్ధి రంగంలో పారదర్శకత, ప్రణాళికాబద్ధ అభివృద్ధి, భవన నిర్మాణ ప్రక్రియను సరళతరం చేయడమే లక్ష్యంగా.. భవన నిర్మాణ నిబంధనలకు సంబంధించి కీలక సవరణలు చేస్తూ సర్కారు జీవో నం.95 జారీ చేసింది. దీని ప్రకారం.. 21 మీటర్లు అంతకంటే ఎక్కువ ఎత్తున్న భవనాలను హైరైజ్ భవనాలుగా పరిగణిస్తారు. కానీ, ఎత్తు కొలవడానికి.. పారిశ్రామిక భవనాల్లో అయితే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, బాయిలర్ గదులు, లిఫ్ట్ మెషీన్ గదులు, కోల్డ్ స్టోరేజ్‌లను, ఇతర భవనాల్లో అయితే నీటి ట్యాంకులు, నిర్మాణ పరమైన డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. 750 నుంచి 2000 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ప్లాట్లలో 18-21 మీటర్ల ఎత్తు వరకు భవనాలు కట్టుకోవాలంటే కచ్చితంగా టీడీఆర్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. పార్కింగ్, ఇతర నిబంధనలు పాటించడం తప్పనిసరి. హై-రైజ్ కాని సాధారణ భవనాల విషయంలో.. రోడ్డు విస్తరణకు సంబంధించిన కనీస సెట్‌బ్యాక్‌లను పాటిస్తూ మిగిలిన సడలింపుల కోసం టీడీఆర్ వినియోగించుకోవచ్చు. అదే హై-రైజ్ భవనాల్లో అయితే, నిర్ణీత సెట్‌బ్యాక్‌లలో 10 శాతం వరకు మినహాయింపు పొందవచ్చు. కానీ, భవనం చుట్టూ 7మీటర్ల ఖాళీ స్థలం కచ్చితంగా ఉండాలి. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్పు లేదా తొలగింపు జరిగితే, సంబంధిత చార్జీలను చెల్లించడం లేదా సమానమైన టీడీఆర్ సమర్పించడం ద్వారా పరిష్కారం పొందవచ్చు. 2000 చ.మీ. కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తులకు అనుమతులు ఇస్తారు. 40 అడుగుల రోడ్డు ఉంటే 3 అంతస్తులు, 60 అడుగులు ఉంటే 4 అంతస్తులు, 80 అడుగులు ఉంటే 5 అంతస్తుల వరకూ అదనంగా నిర్మించుకోవచ్చు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు, ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఉంటే దానికి సంబంధించిన నిబంధనలను పాటించాలి. 10 నుంచి 20 అంతస్తుల భవన నిర్మాణాలుంటే.. 10వ అంతస్తుపైన ఉన్న మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో మేర, 20 అంతస్తుల కంటే ఎక్కువ భవనాల్లో 20వ అంతస్తు పైన 5 శాతం మేర టీడీఆర్ వినియోగం తప్పనిసరి. 50 శాతం టీడీఆర్‌ను భవన నిర్మాణానికి అనుమతి మంజూరు చేసే సమయంలో, మిగతా టీడీఆర్‌ను ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు సమర్పించాలి.

## నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 22:

శాసనసభ, శాసనమండలిలో సోమవారం నుంచి రాష్ట్ర బడ్జెట్‌పై సాధారణ చర్చ జరగనుంది. 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ నెల 20న శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. రంజాన్ పండుగ సందర్భంగా రెండు రోజుల విరామం అనంతరం సోమవారం ఉభయ సభలు పునఃప్రారంభం కానున్నాయి. సోమ, మంగళవారాల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ చేపట్టనున్నారు. బుధవారం పద్దులపై చర్చ ప్రారంభం కానుంది. కాగా, సోమవారం శాసనసభలో రెండు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రశ్నోత్తరాల సమయం అనంతరం తెలంగాణ వైద్య విధాన పరిషత్ బిల్లు -2026ను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెడతారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల నియామకాల నియంత్రణ, సిబ్బంది, వేతన చెల్లింపుల క్రమబద్ధీకరణ చట్టం సవరణ బిల్లునును డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సభలో చర్చకు పెట్టనున్నారు.

## నేటి నుంచి 'వాహన్' పోర్టల్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 22:

రాష్ట్ర రవాణా శాఖలో పరిస్థితి గందరగోళంగా తయారైంది. ఓవైపు 'సారథి' పోర్టల్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని వాహనదారులు మొత్తుకుంటుంటే అవేమీ పట్టనట్టు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా సోమవారం నుంచి'వాహన్' పోర్టల్ సేవలను ప్రారంభించేందుకు రవాణా శాఖ ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేశారు. ఇకపై వాహన రిజిస్రేషన్, ట్రాన్స్‌ఫర్, పర్మిట్ల జారీ, ఫిట్నెస్ టెస్టులు తదితర కార్యకలాపాలన్నీ ఇందులోనే జరుగుతాయి. 'వాహన్' సేవలు అందుబాటులోకి వస్తే తెలంగాణ ఆర్టీఏ వ్యవహారాలన్నీ కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లోకి వెళ్లినట్టే. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 'సారథి' పోర్టల్‌లో వాహనదారులు లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలంటే సాంకేతిక సమస్యలు చుక్కలు కనిపిస్తున్నాయి. 40% లైసెన్సుల డాటా ఆ పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్తున్నారు. దీంతో చాలా మంది వాహనదారులు తమ లైసెన్స్ గడువు ముగిశాక స్లాట్ బుకింగ్‌కు ప్రయత్నిస్తే 'నో డాటా' అని చూపుతున్నది.

# హార్మూజ్‌ను తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ ఇరాన్ ప్రతినిధి అలీ మౌసవి ఆదివారం మాట్లాడుతూ ఇరాన్ శత్రు దేశాలతో సంబంధం లేని నౌకలన్నింటినీ జలసంధి గుండా భద్రంగా, సురక్షితంగా వెళ్లే ఏర్పాట్లను టెహ్రాన్ చేసిందని తెలిపారు. సముద్ర రవాణా భద్రతను పెంచడానికి, గల్ఫ్‌లో సముద్రయాన సిబ్బందిని రక్షించడానికి ఐరాసతో సహకరించడానికి తాము సిద్ధమేనని చెప్పారు. హొర్ముజ్‌లో ప్రస్తుత పరిస్థితికి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఏకపక్ష దాడులే కారణమని ఆరోపించారు. ఇప్పటికీ దౌత్యమార్గంలో సమస్య పరిష్కారానికి ఇరాన్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందుకు దురాక్రమణ పూర్తిగా ఆగిపోవడం, పరస్పర నమ్మకం, విశ్వాసం చాలా ముఖ్యమని మౌసవి పేర్కొన్నారు. నతాంజ్ అణుకేంద్రంపై దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ విరుచుకుపడింది. ఇజ్రాయెల్ అణు కేంద్రానికి నిలయంగా ఉన్న డిమోనా పట్టణంతో పాటు అరద్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా పౌరులు గాయపడ్డారు. భారత సంతతి పౌరులు ఎక్కువగా ఉండే డిమోనాను 'లిటిల్ ఇండియా'గా కూడా వ్యవహరిస్తుంటారు. శనివారం నతాంజ్ అణు కేంద్రంపై చేసిన దాడికి ప్రతీకారంగా ఈ దాడులు చేసినట్టు ఇరాన్ ప్రకటించింది. దెబ్బకు దెబ్బ లక్ష్యంతో డిమోనాలోని షిమోన్ పెరెస్ నెగెవ్ న్యూక్లియర్ సెంటర్‌పై దాడి చేసినట్టు తెలిపింది. రెండు పట్టణాలపై నేరుగా జరిపిన క్షిపణి దాడుల్లో అక్కడి నివాస భవనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వందలాది మంది గాయపడ్డారని తెలిపింది. ఈ రెండు పట్టణాల్లో ఇజ్రాయెల్ ఇంటర్‌సెప్టార్స్ ప్రయోగించినా, క్షిపణులను అడ్డుకోవడంలో అవి విఫలమయ్యాయి. దీంతో వందలాది కిలోల వార్‌హెడ్స్‌తో వచ్చిన క్షిపణులు భారీ విధ్వంసాన్నే సృష్టించాయని, అక్కడి అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది. అరద్‌లో 84 మంది గాయపడ్డారని, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉందని, డిమోనాలో 33 మంది గాయపడ్డారని వెల్లడించింది. ఆకాశం నుంచి ఒక అగ్నిగోళం వచ్చిన విధంగా క్షిపణి దాడి జరిగినట్టు వీడియోల్లో కన్పించింది. కాగా, ఇది చాలా కష్టమైన సాయంత్రమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యానించారు. అత్యవసర బృందాలు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయని, హోమ్ ఫ్రంట్ కమాండ్ అధికారులు ఇచ్చే సూచనలు, ఆదేశాలను పౌరులు పాటించి సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. 'అన్ని విధాలుగా శత్రువుపై దాడులు కొనసాగించడానికి మేము కృతనిశ్చయంతో ఉన్నాం' అని ఆయన ప్రకటించారు. ఇజ్రాయెల్‌లో దాడికి గురైన డిమోనా నగరంలో భారతీయులు అధికంగా నివసిస్తుంటారు. లిటిల్ ఇండియాగా వ్యవహరించే ఈ పట్టణం ఇజ్రాయెల్ అణ్వాయుధ కేంద్రం కీలక ప్రదేశాలలో ఒక దానికి 20 కి.మీ దూరంలో ఉంది. ఈ నగరంలోకి అడుగుపెట్టిన వెంటనే ప్రదర్శనకు ఉంచిన రంగురంగుల దుస్తులు ఆకట్టుకోవడంతో పాటు, జిలేబీలు, చాట్‌ల ఘుమఘుమలు మనల్ని తాకుతాయి. 7,500 మందితో భారత-యూదు కమ్యూనిటీ వారు ఇక్కడ పటిష్ఠ ముద్ర వేశారు. పట్టణ జనాభాలో 30 శాతం మంది భారతీయ సంతతికి చెందిన వారే ఉన్నారు. మరాఠీని అనర్గళంగా, హిందీ కొద్దిగా మాట్లాడుతూ ఉంటారు. ఇక్కడ క్రికెట్‌ను ఆరాధించే వారి సంఖ్య అధికంగానే ఉంది.

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను..

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-మార్చి22:
ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి టాపిక్ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆయన 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుం దని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలు గు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొన సాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవం త్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నా రు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు.

సంపుటి 1 సంచిక 296 వార్త వేదిక సూర్య హైదరాబాద్ సోమవారం, మార్చి 23, 2026




# ప్రజా పాలన - ప్రగతి పాలన

## బాబుల్ రెడ్డి నగర్‌లో డీసీ సమ్మయ్య పర్యటన

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి పాలన' కార్యక్రమంలో భాగంగా ఆదివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, నర్సాబాయి కుంట తదితర ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్ (డీసీ) సమ్మయ్య పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, సిబ్బందితో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. పర్యటనలో భాగంగా డీసీ సమ్మయ్య కాలనీల్లో తిరుగుతూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నర్సాబాయి కుంట పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా డీసీ సమ్మయ్య మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ప్రతి ఇంటికీ చేరాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పారిశుధ్య లోపం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల వంటి మౌలిక వసతులపై అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తాం. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలోసహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి అధికారులు, , శానిటేషన్ సిబ్బంది బాబుల్ రెడ్డి నగర్ నివాసితులు పాల్గొన్నారు.






## ఉద్యోగం రాక యువకుడు ఆత్మహత్య.. పెళ్లి ముందు విషాదం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**
శివరాంపల్లి వికర్ సెక్షన్ కాలనీలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. సిద్ధార్థ్ అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ఎవరితోనూ గొడవలు పెట్టుకునే వ్యక్తి కాదని, ఎప్పుడూ ఉద్యోగం గురించే ఆలోచించేవాడని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉద్యోగం రాకపోవడం వల్లే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని రోజుల్లోనే సిద్ధార్థ్ వివాహం నిశ్చయమై ఉండగా, ఇలాంటి ఘటన జరగడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో అత్తాపూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అత్తాపూర్ జీహెచ్ఎంసీలో 'ప్రాపర్టీ టాక్స్' పరిష్కార వేదిక

### ప్రజల ముంగిటకే పాలన.. ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలి: డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**






పన్ను చెల్లింపుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్-20 కార్యాలయంలో 'ప్రాపర్టీ టాక్స్ పరిష్కార వేదిక'ను ఆదివారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పన్నుకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజల నుండి భారీగా ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆస్తి పన్ను విధింపులో తప్పులు, పేరు మార్పిడి (మ్యుటేషన్), పెండింగ్ అడ్జస్ట్‌మెంట్లపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అందిన ప్రతి ఫిర్యాదును ఏమాత్రం జాప్యం చేయకుండా, నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న ఏఎంసీలు మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఏఎంసీలు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, ఇతర విభాగాల అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైలర్ దేవుపల్లి విలేజ్ రోడ్డు కష్టాలు







### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ చూపాలి! డ్రైనేజీ పైప్‌లైన్ వేశారు.. రోడ్డు మరిచారు - నరకప్రాయంగా మారిన రాకపోకలు

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**
అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని , మైలర్ దేవుపల్లి విలేజ్ ప్రాంతంలో పౌర సౌకర్యాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అభివృద్ధి పేరుతో చేపట్టిన పనులు కాస్తా స్థానికులకు శాపంగా పరిణమించాయి. ఈ ప్రాంతంలో నెలల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం ప్రధాన రహదారులను తవ్విన అధికారులు, పనులు పూర్తయిన తర్వాత రోడ్డు పునరుద్ధరణను గాలికి వదిలేశారు. ఫలితంగా స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. పైప్‌లైన్ వేయడం కోసం తవ్విన మట్టిని అలాగే వదిలేయడంతో, ప్రస్తుతం ఆ మార్గమంతా ఎగుడుదిగుడుగా మారిపోయింది. కనీసం అడుగు తీసి అడుగు వేయడానికి కూడా వీల్లేని విధంగా రహదారి తయారైంది. చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారి, గుంతలు తేలి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ముఖ్యంగా వృద్ధులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఈ బురదలో జారి పడుతున్న సంఘటనలు నిత్యకృత్య మయ్యాయి. స్థానిక సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు పనులపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించి, యుద్ధ ప్రాతిపదికన కొత్త రోడ్డు నిర్మించేలా చూడాలని విన్నవిస్తున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్లే తాము ఇబ్బందులు పడుతున్నామని, ఎమ్మెల్యే జోక్యం చేసుకుని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనలు ఉధృతం చేస్తామని కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు.

# బండ్లగూడ జాగిర్ - పీరంచెరువులో ఘనంగా 'స్వచ్ఛా సండే'



### 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సరస్సు ప్రక్షాళన
### పాల్గొన్న జోనల్ కమిషనర్ మందు మకరంద్, డిప్యూటీ కమిషనర్ సురేంద్ర రెడ్డి
### డ్రోన్ల ద్వారా దోమల నివారణ మందుల పిచికారీ







**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా అమలు చేస్తున్న '99 డేస్ యాక్షన్ ప్లాన్'లో భాగంగా, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పీరంచెరువు సరస్సు వద్ద ఆదివారం 'స్వచ్ఛా సండే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మందు మకరంద్ , డిప్యూటీ కమిషనర్ సురేంద్ర రెడ్డి స్వయంగా పాల్గొని సరస్సు ప్రక్షాళన పనులను పర్యవేక్షించారు. కేవలం అధికారులు మాత్రమే కాకుండా, స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుగ్గా భాగస్వాములయ్యారు. సరస్సు పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, పిచ్చిమొక్కలను శానిటేషన్ సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా సరస్సు సుందరీకరణ మరియు అభివృద్ధిపై స్థానికులు అధికారులకు పలు సూచనలు చేశారు. దోమల నివారణే ధ్యేయంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి సరస్సు పరిసరాల్లో యాంటీ-లార్వా ఆపరేషన్ నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా మందులను పిచికారీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. పీరంచెరువు సరస్సు అభివృద్ధికి త్వరలోనే అన్ని శాఖల అధికారులతో 'కన్వర్జెన్స్ మీటింగ్' ఏర్పాటు చేసి, సమగ్రమైన మాస్టర్ ప్లాన్ రూపొంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి పి ఓ స్వాతి, ట్రైనీ గ్రూప్-1 అధికారులు, యూసీడీ టీమ్, ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల బ్రతుకులు చిందరవందరం

### తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆవేదన

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :**





రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుధ్య కార్మికుల దయనీయ పరిస్థితులపై తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వట్టిపల్లి ప్రాంతానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు ఎస్. శంకరమ్మ (55), గగన్‌పాడ్ నివాసి, మార్చి 8, 2026న ఉదయం విధులకు వస్తున్న సమయంలో శంషాబాద్ ప్రాంతంలో అతివేగంతో వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే తోటి కార్మికులు ఆమెను శంషాబాద్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ ప్రమాదంపై సంబంధిత అధికారులు స్పందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సంఘం నాయకులు విషయాన్ని అడిషనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో మాట్లాడి సమాచారం సేకరించారు. తదుపరి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యతో కలిసి మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు, అత్తాపూర్ సర్కిల్ అధికారులు డి.ఈ తిరుపతి, ఏ.ఈ ఆశిష్ కలిసి శంకరమ్మ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమెకు ఎడమ చెయ్యి విరగడం, పక్కటెముకలు దెబ్బతినడం వంటి తీవ్ర గాయాలు కావడంతో పూర్తిగా కోలుకో వడానికి సుమారు సంవత్సరం సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవత్వ దృక్పథంతో అధికారులు కార్మికురాలికి ఆర్థిక, వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

సంపుటి 1 సంచిక 296 **వార్త వేదిక సూర్య** హైదరాబాద్ సోమవారం, మార్చి 23, 2026

## సిసి రోడ్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మార్చి 22(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ మారుతి విధిలో జరుగుతున్న సిసి రోడ్ పనులను ఆదివారం స్థానిక మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు








## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, మార్చి 22(వార్త వేదిక సూర్య)

బేగంపేట లో కొంతం శ్రీముఖ్ నందు నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే జిమ్ చేయడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు యువకులు మహిళలు పాల్గొన్నారు

## స్వాములవారి లింగోటం శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

### చైర్మెన్ గా ఏడుదొడ్ల నర్సిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

నాంపల్లి, మార్చి 22 (వార్త వేదిక సూర్య)





నల్లగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలో గల స్వాములవారి లింగోటం గ్రామంలో గల శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఆదివారం సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ కమిటీనీ ఎన్నుకోగా ఏడుదొడ్ల నర్సిరెడ్డి ని చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామంలో గల అతి పురతనమైన శివాలయం శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఇక్కడి స్థల పురాణం ప్రకారం వందల సంవత్సరాల క్రితం శంకరాచార్యులు ప్రతిష్టించిన లింగంగా,గతంలో ఈ గ్రామం ఒక అగ్రహారంగా ఉండేది అని చెపుతారు. ఇలాంటి దేవాలయం నేడు శిథిలావస్థకు చేరింది కొంత మంది దాతలు పలు మర్మతులు చేపించినా కానీ నూతన దేవాలయ నిర్మాణం కలగానే మిగిలిపోయింది.ప్రజల ఆకాంక్ష మేరకు నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఎలాగైనా దేవాలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకొనిక కమిటీ వేసి అధ్యక్షుడిని,కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.నూతన చైర్మెన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ నా ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిజేస్తున్నాను,శివుడి ఆజ్ఞా లేనిదే చీమ అయినా కుట్టదు అంటారు,ఇది కూడా శివ ఆజ్ఞా తోనే జరిగింది,నిను నూతన దేవాలయ నిర్మాణం కొరకు అహర్నిశలు పనిచేస్తాను,దానికి మీరంతా నాకు సహాయ సహకారాలు అందించాలి అని అన్నారు.దేవాలయ కమిటీ బాడీలో ఉపాధ్యక్షుడిగా అమానగంటి నరసింహ రావు, ప్రధాన కార్యదర్శి గోపు యాదయ్య,కోశాధికారిగా మిరియాల రంజిత్ కుమార్,మిగతా బాడీ లో మారగోని శంకర్,కోన్ రెడ్డి ఏడుకొండలు,బెక్కం రమేష్, గోపు వెంకటయ్య,నల్లపు మల్లయ్య,దుబ్బ జనార్ధన్,పడగండ్ల శ్యామల, మారగొని యాదయ్య,కొమ్ము నరసింహ, జమలాపురి లక్ష్మయ్య,నల్లపూ సైదయ్య ,నల్లపు రాజశేఖర్ ,కీత హరినారాయణ,ఆవుల బక్కలయ్య,అంగిరేకుల పాండు, ఇరువెంటి లక్ష్మణ శర్మ,గడ్డి పుల్లయ్య,సురిగి నరసింహ,గండికోట వెంకటయ్య,తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అరుదైన ఆధ్యాత్మిక సంపద.. భాగ్యనగరంలో..


# మరో 'అయోధ్య'!






### ప్రపంచంలోనే నాలుగో ఆలయం.. శాస్త్రిపురంలో కొలువుదీరిన అయోధ్యనాథుడు





మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :

విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన, అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కలిగిన ఆలయాలు కేవలం నాలుగు మాత్రమే ఉంటే.. అందులో ఒకటి మన భాగ్యనగరంలో ఉ ఒదన్న విషయం ఎంతమందికి తెలుసు? నగరంలోని శాస్త్రిపురం ప్రాంతంలో వెలసిన 'శ్రీ అయోధ్యనాథ్ మందిరం' ఇప్పుడు ఆధ్యాత్మిక , భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. హైదరాబాద్‌లోని సందడి గల రోడ్లు, కాంక్రీట్ భవనాల మధ్య ఒక నిశ్శబ్ద ఆధ్యాత్మిక అద్భుతం దాగి ఉంది.అది శాస్త్రిపురంలోని శ్రీ అయోధ్యనాథ్ మందిరం. ఇది కేవలం ఒక గుడి మాత్రమే కాదు, ఒక పండితుడి అంకితభావానికి, ఒక అరుదైన శిల్పకళా వైభవానికి సజీవ సాక్ష్యం. ఈ ఆలయంలోకి అడుగుపెట్టగానే మనల్ని మంత్ర ముగ్ధులను చేసేది అక్కడి ప్రధాన విగ్రహం. అది ఒకే ఒక శిల (ఏకశిల). కానీ, ఆ రాయిని తదేకంగా చూస్తుంటే.. అందులో ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా ముప్పైకి పైగా దేవతామూర్తులు కనిపిస్తారు. శ్రీరామ పట్టాభిషేక ఘట్టం, వైకుంఠ దృశ్యాలు ఆ అద్భుత శిల్పంలో ఒదిగిపోయాయి. భక్తుల నమ్మకం ప్రకారం, ఇలాంటి అరుదైన విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నాలుగే ఉన్నాయి: పూరీ, గుజరాత్, అయోధ్య.. ఆపై మన భాగ్యనగరం.ఈ కథలో అసలైన నాయకుడు ఒక వృద్ధ పండితుడు. ఆ ప్రాంతంలో హిందూ కుటుంబాల సంఖ్య దాదాపు శూన్యమైనా, ఆయన ఎప్పుడూ భయపడలేదు. తన ప్రాణం ఉన్నంతవరకు ఆ ఆలయాన్ని, ఆ ఏకశిలా రాముడిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. చుట్టూ పరిస్థితులు ఎలా ఉన్నా, నిత్యం దీపం వెలిగించి, నైవేద్యం పెట్టి, ఆ దేవాలయం ఒక వెలుగు దివ్వెలా ఉండేలా చూశారు. ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన వదిలి వెళ్ళిన ఆ ఆధ్యాత్మిక వారసత్వం నేటికీ అక్కడ ప్రతిధ్వనిస్తోంది.

## అలకాపూర్ క్రీడాకారుడి అద్భుత విజయం: నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో వేణు ముప్పాల జోరు




మైలర్ దేవ్ పల్లి, మర్చి 22 ( వార్త వేదిక సూర్య ) :

అలకాపూర్ నివాసి, జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వేణు ముప్పాల జాతీయ వేదికపై తన సత్తా చాటారు. ప్రతిష్టాత్మకమైన యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2025-26 లో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచారు. క్వాలిఫికేషన్ రౌండ్లలో వరుస విజయాలు సాధించి, అటు పురుషుల సింగిల్స్, ఇటు డబుల్స్ విభాగాల్లో మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు.పురుషుల సింగిల్స్ క్వాలిఫికేషన్ ఫైనల్‌లో వేణు ముప్పాల, తమిళనాడుకు చెందిన శివ శంకర్‌తో తలపడ్డారు. సుమారు 57 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో వేణు 15-9, 12-15, 15-11 తేడాతో విజయం సాధించి మెయిన్ డ్రాకు అర్హత సాధించారు. డబుల్స్ విభాగంలోనూ వేణు ముప్పాల తన జోరును కొనసాగించారు. తన భాగస్వామి జ్ఞాన ప్రసాద్ రెడ్డితో కలిసి, మహారాష్ట్రకు చెందిన టాప్ సీడ్ జోడీ సచిన్ భారతి - కౌశిక్ వర్తక్‌లను ఓడించి సంచలనం సృష్టించారు. 74 నిమిషాల పాటు సాగిన ఈ మారథాన్ మ్యాచ్‌లో 13-15, 15-10, 15-13 తేడాతో విజయం సాధించి మెయిన్ డ్రాలోకి అడు గుపెట్టారు. గత నాలుగేళ్లుగా సాగిస్తున్న కఠిన శ్రమకు ఈ విజయం ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. ఒకే టోర్నమెంట్‌లో అటు సింగిల్స్, ఇటు డబుల్స్ రెండింటిలోనూ క్వాలిఫికేషన్ ద్వారా మెయిన్ డ్రాకు చేరుకోవడం ఒక విశిష్టమైన సాధనగా క్రీడా నిపుణులు కొనియాడారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో కర్ణాటకకు చెందిన శికా లాంబ్‌తో జతకట్టిన వేణు, క్వాలిఫికేషన్ ఫైనల్ వరకు వెళ్లినప్పటికీ స్వల్ప తేడాతో మెయిన్ డ్రా అవకాశాన్ని కోల్పోయారు. ప్రస్తుతం వేణు ముప్పాల మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ, భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దుతున్నారు.

## శాలిహావన చక్రవర్తి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం



నల్గొండ టౌన్ మార్చ్ 22 /వార్త వేదిక సూర్య/

నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన శ్రీ శాలిహావన చక్రవర్తి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావుల ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..





## చౌటుప్పల్, నారాయణపురం



## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు

మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య);

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 2006బిబి2007 విశ్వ భారతి ఉన్నత పాఠశాలలో బిపాషా పదో తరగతి చదువుకున్నారు. ఇటీవల ఆమె భర్త రహీం ఆకాల మృతి చెందటంతో తమ తోటి స్నేహితురాలికి ఇబ్బందులను గుర్తించిన బాల్య స్నేహితులు 40 వేల రూపాయలు సేకరించి ఆదివారం బిపాషా కు ఆమె నివాసంలో ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కష్టాలల్లో స్నేహితురాలిని ఓదార్చి, భవిష్యత్ లో కూడా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి పూర్వ ఉపాధ్యాయులు బయ్యని రాజు, పూర్వ విద్యార్థులు తొట్ల నరేష్, కంసాని రాజిరెడ్డి, అంబటి శ్రీకాంత్, వనం మహేష్, శ్రీకాంత్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, పరశురాములు, దండవేణి మంజుల, గంగుల ప్రియాంక, నిలిగొండ భాగ్యలక్ష్మి, వంగ సంధ్య, మామిడి ఉష ,హేమలత, స్వప్న ,లోడంగి జ్యోతి, ఎండి బి పాషా తదితరులు పాల్గొన్నారు.

## నర్మెట్ట రైతు సమ్మేళనానికి బయలుదేరిన పాలడుగు రైతులు. .

మోత్కూరు, మార్చి 22( వార్త వేదిక సూర్య );



మండల పాలడుగు గ్రామ శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పతి దారుల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నర్మెట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు సమ్మేళనం ద్వార ఆయిల్ ఫామ్ సాగు,మార్కెటింగ్ అవకాశాలు,ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కొరకు తమ ఎఫ్ ఎస్.ఓ. పరిధిలోని రైతులు ఆదివారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోపీనాథ్, అశోక్ , సింహ ప్రసాద్ ,ఆయిల్ పెయిడ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత ,మార్కెట్ డైరెక్టర్ కొంపల్లి లలిత,,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్ ,,రైతు సంఘ డైరెక్టర్లు ముక్కముల మత్స్యగిరి ,అంతటి వెంకటయ్య,మర్రిపెల్లి యాదయ్య, యాస మాధవి,రైతులు జోరుక బిక్షం,కొంపల్లి గోరయ్య, వల్లపు వెంకన్న,సత్తయ్య, మల్లేష్,చిట్కాలయ్య, గోవిందు,రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు పెద్ద చెరువు అందాల సుందరీకరణ

మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య );



ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆదివారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 430, విస్తీర్ణం 98 ఎకరాల 14 గుంటలు లోతు 20 పీట్స్ లో గల ఈ చెరువు గత కొన్ని 20 సంవత్సరాలకంటే ఈ సంవత్సరం నీటిమట్టం ఎక్కువగా ఉందని ,ఈ చెరువు ను మోత్కూరు, తిరుమలగిరి ప్రధాన రహదారి ప్రక్కనే ఉండడం వలన ఈ చెరువును గత ప్రభుత్వం మినీ ట్యాంక్ బ్యాండ్ నామకరణం చేసినప్పటికీ....అభివృద్ధి నోచుకోలేక పోయింది.అప్పటి నుంచి ఇక్కడ ప్రజలు మినీ ట్యాంక్ బండ్ గా పిలుస్తామని పట్టణవాసులు తెలిపారు..

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది వరం

మోత్కూరు, (అడ్డగూడూరు )మార్చి 22 (వార్తా వేదిక సూర్య);



నిరుపేదల ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరం లాంటిదని యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు రామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి సుంకర బోయిన నాగలక్ష్మి గత కొంతకాలంగా మెదడు సంబంధిత ఉగాదితో బాధపడుతుండగా ఈ విషయాన్ని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి సర్పంచ్ చేడే అంబేద్కర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 3,54000 రూపాయలు మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లో ఆమె కుటుంబ సభ్యులకు ఎంపీ చెక్కును అందజేశారు. నిరుపేద తనకు ముఖ్యమంత్రి సహాయనిధికి సహకరించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సర్పంచ్ చేడే అంబేద్కర్ కు నాగలక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడే మహేందర్ ఉన్నారు.

# మహిళా శక్తి మిషన్. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పం







## "మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకం' నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మార్చి 22 (వార్త వేదిక సూర్య):-

డిండి మండలంలోని సోమ్లా తండా, కామేపల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 10. 00లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ డిండి మండలంలోని ఎర్రారం, టీ. గౌరారం, ఖానాపూర్, పెద్ద తండా, చెరుకు పల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు డిండి మండలంలోని టీ. గౌరారం, ఖానాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. టీ. గౌరారం గ్రామంలో హై స్కూల్ ప్రహారీ గోడ,ఆహార ధాన్య నిల్వ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య (ఒూ) భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈఓ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దశలవారీగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు నాణ్యమైన



పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనుంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి 3 రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగిజావ అందించడం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఇకపై కొత్తగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించడం. విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల్లో ఇదొక సరికొత్త అధ్యాయానికి నాంది."ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశా దీపం. అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తున్నాం" తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలను నిజం చేసే సంకల్పపత్రమే ఈ బడ్జెట్. పేదవాడి కన్నీరు తుచిన నాడే నిజమైన అభివృద్ధి అన్న మహాత్మాగాంధీ మాటలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఒక సుందరమైన,సుసంపన్నమైన, ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించే బ్లూ ప్రింట్ ఈ బడ్జెట్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామన్నపేట (వార్త వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమితులైనటువంటి గౌరవ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శోభనాద్రి పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మరియు సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు ఏటేల్లి పరమేష్, బోడిగే శ్రీనివాస్ గౌడ్, ముక్కముల నర్సింహా యాదవ్, రమేష్,సైదులు,శ్రీశైలం,జహంగీర్, తాడురు సైదులు, కన్నీబోయిన సైదులు,లింగ స్వామి,సాయి, ముక్కముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామన్నపేట ( వార్త వేదిక సూర్య )

ఆదివారం నాడు రామన్నపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2000 -2001 ుాఎవీ హై స్కూల్ గురువులు ఉ య్యాల రాములు, గోపాల్ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలోని అమృతవనం లో విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడబోయిన ఉపేందర్, ఆవుల నరేందర్, గాదే సతీష్, గాదే రాము, నోముల చంద్రశేఖర్, నల్ల వెంకట్రెడ్డి, ఆకవరపు ఉదయ్ కుమార్, అప్పం సంతోష్, కోనూరు లింగస్వామి, గుమ్ముల నర్సిరెడ్డి , మహేష్, కవిత ,ప్రీతీ కవిత, హేమలత, మమత, సత్య శ్రీ, రాపోలు శ్యాంసుందర్, కొండా వెంకటేశం,శివకుమార్ ,రెవణాల సత్యనారాయణ, మథిన్, ఎస్కే మహబూబ్, జానీ,సునీత తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



## మృత్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట ( వార్త వేదిక సూర్య )

రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన ఏలూరి రవి ఇటీవల హైదరాబాదులో ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఇతర వస్తువులను ఆదివారం గ్రామానికి చెందిన నాయకుడు బి ఎన్ గౌడ్ అందజేశారు. రవి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయని కూడా చేయనున్నట్లు ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, పుట్టల మహేష్, మేడి సంతోష్, గట్టు బాలు, భూలచ్చి నరసింహ గౌడ్ తదితరులున్నారు.

## గవర్నర్ స్వాగతం పలికిన కలెక్టర్ భాస్కర్ రావు

( యాదాద్రి భువనగిరి బ్యూరో ) మార్చి 22 వార్తా వేదిక సూర్య



ఆదివారం రోజు భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా ఇటీవల పీఎం సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడానికి విచ్చేసిన గౌరవ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల గారిని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మార్యాద పూర్వకముగా గవర్నర్ ను రిసీవ్ చేసుకున్నారు.

సంపుటి 1 సంచిక 296 వార్త వేదిక సూర్య హైదరాబాద్ సోమవారం, మార్చి 23, 2026

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా
# తిరుమల కవిత వెంకటేష్ గౌడ్



యాదాద్రి వార్తవేదిక సూర్య న్యూస్ ప్రతినిధి మార్చి 22 :
యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకత్వానికి మరింత ప్రాధాన్యత లభించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం నాడు భువనగిరి హోటల్ వివేర లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు.

పార్టీ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియామక పత్రం అందుకున్న అనంతరం తిరుమల కవిత గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తానని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె అన్నారు..



## శ్రీశ్రీశ్రీ రేనుక ఎల్లమ్మ ముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయం అభివృద్ధి కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ మార్చి 22 వార్తా వేదిక సూర్య
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేనుక ఎల్లమ్మ ముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయం అభివృద్ధి కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా ఊదరి వెంకటేష్ మహాజన్, ఎర్ర భుజంగం, బద్రి గాలయ్య, లందగిరి వెంకటేశం, అధ్యక్షులు గా ఊదరి భూపాల్, ఉపాధ్యక్షులు గా కడుపు ఉపేందర్, వంగూరి నవీన్, ఎర్ర శ్రవణ్, లందగిరి పవణ్ కళ్యాణ్, సుక్క ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా బద్రి బాలకృష్ణ, కోశాధికారి గా ఎర్ర శివాజీ, కార్యదర్శులు గా కడుపు శ్రీకాంత్, ఎర్ర శ్రవణ్, లందగిరి కిరణ్, కడుపు నరేశ్, ఊదరి అంజయ్య లతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులు గా, 11మందిని గౌరవం సలహాదారులుగా ఎన్నుకున్నారు.

# నాపై ఇంటెలిజెన్స్ నిఘా

**సొంత ప్రభుత్వంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు!**

**తనపై ఇంటెలిజెన్స్ వర్గాలు నిఘా పెట్టాయని ఆరోపణ**

**తన కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని వెల్లడి**

**ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటానోనని ప్రభుత్వంలో ఆసక్తి నెలకొందని వ్యాఖ్యలు**

**అయితే తాను ప్రస్తుతానికి ఏమీ చేయబోనని స్పష్టీకరణ**

హైదరాబాద్, వార్తా వేదిక సూర్య



తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేసి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు. ప్రభుత్వం తనపై నిఘా పెట్టిందని, తన ప్రతి కదలికను ఇంటెలిజెన్స్ వర్గాలు గమనిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాను ఏం మాట్లాడినా రాష్ట్రంలో సంచలనమవుతోందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తన కార్యకలాపాలపై ప్రత్యేకం దృష్టి సారించిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. తాను ఎక్కడికి వెళుతున్నది, ఏం చేస్తున్నది అనే విషయాలపై నిరంతరం నిఘా కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తాను ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకుంటానోనని ప్రభుత్వంలో ఆసక్తి నెలకొందని, అందులో భాగంగానే ఈ నిఘా ఏర్పాటు చేశారని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే, తనపై ఎన్ని నిఘాలు పెట్టినా ప్రభుత్వం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ప్రస్తుతానికి ఎలాంటి చర్యలకు పాల్పడబోనని, ఎలాంటి నిర్ణయాలు తీసుకోనని తేల్చి చెప్పారు. తనపై అనవసరంగా దుష్ప్రచారం జరుగుతోందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, రాజీనామా చేయబోనని, పార్టీ మారనని, కొత్త పార్టీ పెట్టబోనని స్పష్టం చేశారు.

**నిధులు సమకూర్చాలన్న మరో ఎమ్మెల్యే వాదనతో ఏకీభవించిన రాజగోపాల్ రెడ్డి**

అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఒక వార్తా కథనాన్ని రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా పంచుకుంటూ ఆయనకు మద్దతు తెలిపారు. యెన్నం చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నానని పేర్కొన్నారు.

"మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తించి వ్యవహరించాలి" అని ఆయన పేర్కొన్నారు.

నాపై కుట్ర జరుగుతోంది.. ఆ ప్రచారాన్ని నమ్మొద్దు: రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలను తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఏపీలోని గుంటూరులో ఒక సామాజిక కార్యక్రమానికి హాజరైన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.

దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఏపీ పర్యటనకు వచ్చినప్పటి నుంచి తనపై రాజకీయంగా తప్పుడు ప్రచారం మొదలుపెట్టారని ఆయన మండిపడ్డారు. "నేను నిన్ననే మీడియా ముందు స్పష్టత ఇచ్చాను. అయినా కొంతమంది కావాలనే నా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మవద్దు. నేను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదు" అని రాజగోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు.

## దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు?

**స్పీకర్ తీర్పుపై హైకోర్టులో బీజేపీ సవాల్...**

హైదరాబాద్, వార్తా వేదిక సూర్య

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం ఇప్పుడు న్యాయస్థానానికి చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని తన పిటిషన్ లో ఆయన కోర్టును కోరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయాన్ని ఏలేటి తన పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడం పక్కాగా ఫిరాయింపు కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు.

నామినేషన్ పత్రాలనే ఆధారంగా తీసుకుని దానం నాగేందర్‌పై తక్షణమే అనర్హత వేటు వేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, పార్టీ మారినప్పటి నుంచి ఆయన ఎమ్మెల్యేగా పొందుతున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై సోమవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరైన నేపథ్యంలో, దానం నాగేందర్ కేసులో హైకోర్టు ఇచ్చే తీర్పు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తును కూడా శాసించే అవకాశం ఉంది.

**చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా**

# చలివేంద్రం ప్రారంభం



## చలివేంద్రాన్ని ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మార్చి 22 వార్తా వేదిక సూర్య
రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ తాటి రామచంద్రం సేవా సమితి నేతృత్వంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు , వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, క్రీస్తు శేషులు తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ను ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కీర్తిశేషులు తాటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారి జ్ఞాపకార్థంగా సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, ప్రతీ సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రమును ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నందుకు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, పాక చిరంజీవి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చెరుకు లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక రవి, గుర్రం వెంకటేశం, గోశిక ప్రభాకర్, బొబ్బిళ్ళ రాజేందర్, రఫీ, బొంగు రమేష్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# అవమానాలు ఇక చాలు

## రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి

జగిత్యాల, వార్తా వేదిక సూర్య
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. "అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను" అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. "నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి" అని ఆయన కార్యకర్తలను కోరారు. జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

# అంగరంగ వైభవముగా శ్రీ సీతారాముల లగ్నపత్రిక



చౌటుప్పల్ మార్చి 22 వార్తా వేదిక సూర్య
చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డు లింగోజిగూడెం లోని శ్రీశ్రీశ్రీ శివమహాదేవ ఆలయం కమిటీ చైర్మన్ బండమీది ఎల్లయ్య, మరియు ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మాందూరి నరేష్, చెరుకు సాయిరాం ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి , పండితులు, గ్రామ పెద్దలు ప్రజల సమక్షంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణమకు లగ్న ప్రతికను పండితులు రాయడం జరిగింది..


ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పర్నె శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, మాజీ అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్,



బాతరాజు అంజయ్య, బండారి ప్రవీణ్, ఎర్రగోని కిష్టయ్య, మాందోరి సురేష్, ఊదరి క్రాంతి, ఎర్రగోని నవీన్ యాదవ్, ఊదరి అంజయ్య, బాతరాజు గిరి, బాతరాజు స్వామి, బంగారు అంజి, బోసి బాబు, అనిల్, నరేష్, పిల్ల వెంకటేష్, ముత్యాల మహేష్, కిరణ్, అక్బర్, శివ, లింగస్వామి, మహేష్, రాజు, తీగల రాజు, శివ, వేణు, గణేష్, సిద్దు, మణికంఠ పాల్గొన్నారు...

# బంజారాహిల్స్‌లో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హల్ చల్.. !

హైదరాబాద్, వార్తా వేదిక సూర్య



ఏపీలోని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హైదరాబాద్‌లో కలకలం సృష్టించారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఉన్న ఓ వివాదాస్పద స్థలం వద్ద ఆయన హంగామా చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

వివరాల్లోకి వెళితే... బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనుక ఉన్న ఆనంద్ ప్రభాత్ సొసైటీ స్థలంపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఆదివారం ఉదయం సీఎం రమేశ్ తన అనుచరులతో కలిసి ఈ స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఉన్నవారిని ఉద్దేశిస్తూ, "వీడియో తీయ్" అంటూ తన సిబ్బందిని ఆదేశిస్తున్న దృశ్యాలు బయటకు వచ్చిన వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన రాకతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## నిరుపేదలకు కొండంత అండ

# కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, మార్చి 22 ( వార్త వేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో కడు నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రమైన పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆదివారం కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గుండవేని శ్రీనివాస్ అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స కోసం రూ. 4 లక్షల 50 వేల విలువ గల ఎల్ఓసి ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

అందజేశారు. బాధితుడు శ్రీనివాస్ కు ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు పేట సర్పంచ్ సరికెల లతికా నరేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, నాయకులు పత్తిపాక రాజు, సంద మహేష్, జాగర్ల మహేష్, ముస్కెమ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణం



**కోరుట్ల, మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో శ్రీ రమణానంద మహర్షి గీతాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి స్వాముల కరకమలంలచే ఆదివారం రాధాకృష్ణు ల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆశ్రమ 47 వార్షికోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ్ల సరోజన, ఎల్లేటి పుల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తిరుమల కవిత వెంకటేష్ గౌడ్



**యాదాద్రి భువనగిరి మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకత్వానికి మరింత ప్రాధాన్యత లభించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం నాడు భువనగిరి హోటల్ వివేర లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.నియామక పత్రం అందుకున్న అనంతరం తిరుమల కవిత గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తానని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె అన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో గ్రామీణ పేదల, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



**మోత్కూరు, మార్చి 22 (వార్తా వేదిక సూర్య ) :**రాష్ట్ర బడ్జెట్ లో గ్రామీణ పేదల, ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి విమర్శించారు .ఆదివారం మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ఆత్మీయ భరోసా అమలుకు అదనపు నిధులు కేటాంచలేదని,కొత్త రేషన్ కార్డుల మంజూరు అంశం ప్రస్తావనే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధనల మేరకు ఉపాధి హామీ పథకానికి రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించవల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఇది గ్రామీణ పేదల మోసంచేయడమేనన్నారు. ఈ పథకాన్ని 2005 లో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చిందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలు వాగ్దానం చేసి కేవలం 600 కోట్లు మాత్రమే కేటాయించి చేతులెత్తిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. కౌలు రైతుకు 15 వేలు, ప్రతి మహిళకు 2500 లు, తులం బంగారం గురించి ఆర్థికమంత్రి ఒక్క మాటకూడా మాట్లాడలేదని, కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డులకు అదనపు నిధులు కేటాంచకపోవడం లబ్ధిదారుల మోసంచేయడమే నని అన్నారు.ఇది గ్రామీణపేదల, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ గా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం వెంకట్ రెడ్డి, మెందు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ,గనగాని అండాలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించిన ప్రధాన అర్చకుడు పై చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరిమార్చి 22( వార్తా వేదిక సూర్య ):** జాతా శౌచం ఉన్నప్పటికీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించి హిందూ ధర్మానికి విఘాతం కలిగించే వ్యవహరించిన యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకుడు కాండూరి వెంకటాచార్యులు ముఖ్య అర్చకులు కాండూరి శ్రీనివాసచార్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ డిమాండ్ చేశారు ఆదివారం ఆయన పలు హిందూ సంఘాల నేతలతో కలిసి యాదగిరిగుట్ట దేవస్థా నం ఈవో జె భవాని శంకర్ కు ఈ మేరకు ఫిర్యాదు చేశారు అనంతరం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న కాండూరి వెంకటాచార్యులు శాస్త్రానికి ఆలయ సంప్రదా యాలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపించా రు కాండూరి వెంకటాచార్యులు సొంత పాలి బంధువైన కాండూరి భార్గవ్ కు శిశువు జన్మించగా హిందూ శాస్త్ర ప్రకారం శిశువు జన్మించిన రోజు నుండి ఆ కుటుంబానికి చెందిన వారికి జత శౌచం పది రోజులపాటు ఉంటుందని తెలిపారు ఈ సమయంలో ఆయన ఆలయానికి వెళ్లడం పూజలు చేయడం ఇతర ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనడం చేయకూడ దని తెలిపారు సొంత పాలుబంధు అయినప్పటికీ కాండూరి వెంకటాచార్యులతో పాటు ముఖ్య అర్చకులు శ్రీనివాసచార్యులు కూడా ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించారని అన్నారు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో వారు పాల్గొని సాంప్రదాయానికి విఘాతం కలిగించారని ఆరోపించారు ఈ విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడేందుకు ప్రయత్నించారని అన్నారు ఫిబ్రవరి 25వ తేదీన జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కాండూరి వెంకటాచార్యులు జాత శౌచం ఉన్నప్పటికీ నిర్వహించారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవుడికి సమర్పించే పట్టు వస్త్రాలను ఆయన మైలలోనే స్వయంగా పట్టుకున్నారని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులకు అధికారులకు మైలలో ఆశీర్వచనం చేశారని ఆరోపించారు ఆ తర్వాత జరిగిన రథోత్సవం సందర్భంగా కూడా ఆయన రథంపై ఎక్కి పూజలు నిర్వహించారని పూర్ణాహుతి చక్రస్నానం కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొన్నారు అని తెలిపారు ఇవన్నీ స్వయంగా జరిగాయని టీవీలలో అన్ని పత్రికలలో ఇవి వచ్చాయని చెప్పారు ఈ విధంగా శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించిన కాండూరి వెంకటా చార్యులు ముఖ్య అర్చకులు కాండూరి శ్రీనివాసచార్యులపై తగిన



చర్యలు తీసుకోవాలని తమ డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇది హిందూ ధర్మాన్ని శాస్త్రాన్ని అవమానపర చడమేనని ఆయన ఆరోపించారు.

ఈ మొత్తం వ్యవహారంపై తగిన విధంగా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు వీరిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఐఏఎస్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తితో కమిటీ వేసి ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు తాము యాదగుట్ట దేవస్థానం ఈవోకు ఒక వినతి పత్రాన్ని అందజేశామని దీనిపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారని నల్ల రాధాకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట దళిత సంఘర్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్ద యుగంధర్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ హనుమాండ్ల విష్ణు, టేకి రాజశేఖర్ విహెచ్పి నేత కొమ్మ గళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల పరిరక్షణ సమితి కన్వీనర్ కనుకుంట్ల విజయకుమార్, బిజెపి నేత బొల్లం చంద్రమౌళి , మన్నెం నరసింహారెడ్డి ఆయన వెంట ఉన్నారు.

# మహేశ్వరంలో ప్రతి ఇంటికి మంచినీళ్లు అందిస్తాం

**గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ మునగపాటి నవీన్**





**మహేశ్వరం మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** మహేశ్వరం మండల కేంద్రంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మంచినీటి సమస్య పునరావృతం కాకుండా చేసి ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించాలనే దృఢసంకల్పంతో 12వ వార్డు పరిధిలోని బీరప్ప గుడి ప్రక్కన ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ వద్ద నూతన బోరును వేయించి ప్రారంభించిన గ్రామం సర్పంచ్. మునగపాటి నవీన్ ,అక్కడే నూతనంగా నిర్మించ తలపెట్టిన డ్వాక్రా బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, కాకి పరమేష్, ఆకుల వీరబాబు, రుకేశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాడమోని ప్రభాకర్, సున్నం కృష్ణ, అవులకాడి శ్రీశైలం, గాజుల శ్రీశైలం, మోతే కృష్ణ, మాద్గుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం మార్చి 22 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 57వ నాదర్గుల్ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ మధుర నగర్ కాలనీ ఫేజ్--3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. మంత్రులు వేసిన శిలాఫలకాలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని, కానీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టక రమన్నారు. కాలనీలలో మిగతా అన్ని డివిజన్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, కనీసం ఈ ప్రభుత్వం మున్సిపల్ శాఖ మున్సిపల్ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి, పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని వగింగ్ కూడా సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకోని సమక్షాన నిలబడాలని ఈ ప్రభుత్వానికి హితువు పలికారు,

ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి సప్న వెంకటరెడ్డి , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి , కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమానికి నిధులు పెంచాలి

**మోత్కూరు, మార్చి 22( వార్త వేదిక సూర్య ):** దళితుల సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిన ప్రభుత్వం, దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య అన్నారు. ఆదివారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ గత బడ్జెట్ లో ఎస్సి సంక్షేమా నికి రూ 40,232 కోట్లు కేటాయించవాల్సి ఉండగా ఈ బడ్జెట్ లో కేవలం రూ 11, 784 మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. దళితుల అభివృద్ధి పేరుతో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం దళితబంధు పేరుతో దళిత కుటుంబానికి 10 లక్షలు ఇస్తామని ప్రకటించి పూర్తిగా అమలు చేయలేక పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా 12 లక్షలు ఇస్తామని ప్రకటించి నప్పటికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాంచకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వారి సంక్షేమాన్ని పక్కనపెట్టడం అంత్యంత బాధకర మన్నారు.



దళితుల అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బడ్జెట్ సవరించి కనీసం 50 వేలకోట్లు కేటాయించాలని యాదయ్య డిమాండ్ చేశారు.

## పడకంటి మదనాచారి, అనూష దంపతుల కుమార్తె లాస్య ఘనంగా హాఫ్ సారి ఫంక్షన్

- పడకంటి ఫ్యామిలీ సారి, దోతీ ఫంక్షన్ ఘనంగా నిర్వహణ
- సారి అండ్ దొతి ఫంక్షన్ లో పాల్గొన్న సుద్దాల మాజీ కో ఆప్షన్ దంతురి మల్లయ్య గౌడ్.
- ఫంక్షన్ లో ఒకే వేదిక పై బాల్యమిత్రుల ఆత్మీయుల కలయిక



**గుండాల,మార్చి 22 వార్తవేదిక సూర్య :** సుద్దాల గ్రామానికి చెందిన పడకంటి కుటుంబం నిర్వహించిన సాంప్రదాయ హాఫ్ సారి మరియు దోతీ వేడుక అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సుద్దాల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు దంతురి మల్లయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారి లాస్యను ఆశీర్వదించారు.పడకంటి కాశ పిచ్చయ్య గారి చిన్న కుమారుడు మదనాచారి, అనూష దంపతుల కుమార్తె లాస్య హాఫ్ సారి (లంగావోని) కార్యక్రమం కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంతో ఆనందభరితంగా జరిగింది. ఈ వేడుక చిన్నారి జీవితంలో ఒక ముఖ్యమైన దశగా భావిస్తూ, నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.హైదరాబాద్ జిల్లెలగూడలోని సహస్ర కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, నాయకులు, బంధుమిత్రులు, బాల్యమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ లాస్యకు ఆశీస్సులు అందిస్తూ, ఆమె భవిష్యత్తు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఇలాంటి సాంప్రదాయ వేడుకలు మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. పడకంటి కుటుంబం ఆతిథ్య సత్కారం అందరినీ ఆకట్టుకుంది.మొత్తంగా ఈ కార్యక్రమం ఆనందం, ఆప్యాయతల మధ్య ఘనంగా ముగిసింది. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు కలిసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాసన్ పల్లి సర్పంచ్ జయసుధ సతీష్ రెడ్డి,శ్రీదర్ రెడ్డి,దొంతి యాదగిరి,పూల స్వామి,దంతురి భాస్కర్ గౌడ్,పడకంటి లింగచారి,నరేష్,దంతురి శ్రీనివాస్ గౌడ్,గణగాని మల్లేష్,తదితరులు పాల్గొన్నారు..



## ఆర్య వైశ్య సంఘం అభివృద్ధికి సమిష్టిగా పాటుపడాలి

**మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య):** ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సమిష్టిగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆ సంఘం మండల అధ్యక్షులు ఇరుకుల్ల వెంకన్న అన్నారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో పట్టణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మొగుళ్ల పెల్లి సోమయ్య మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు చేసిన అభివృద్ధి, సంఘం లావాదేవీలు, నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ సమాజంలో మన సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని కోరారు.అనంతరం పట్టణ సంఘం నూతన కమిటీని మండల అధ్యక్షులు ఇరుకుల్ల వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ సంఘం అధ్యక్షునిగా మొగుళ్ళపల్లి సోమయ్య తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బండారు రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా మురారి శెట్టి శ్రీధర్ ,పి.ఆర్.ఓ బద్ది శెట్టి సంతోష్, ఉపాధ్యక్షులుగా బుక్క విశ్వనాథం,సోమ లింగయ్య,అనంతల అశోక్, కార్యదర్శులుగా బుక్క చంద్రశేఖర్, ఇమ్మడి రమేష్, పందిరి వెంకన్న, గౌరవ సలహాదారులుగా బుస్స శ్రీనివాస్, మిట్టపల్లి నాగేష్, గౌరు శ్రీనివాస్,సోమ నర్సయ్య, అనంతుల వెంకటయ్య, పల్లెర్ల వెంకన్న ,కార్యవర్గ సభ్యులుగా మాశెట్టి వెంకన్న, సోమ కార్తీక్ ,రాపాక శంకర్, సోమ కిరణ్ ,ఇమ్మడి వినోద్, తోనుపునూరి చంద్రశేఖర్ ,అల్లాడి సోమేశ్వర్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు,సోమ సంతోష్, తిపిరిశెట్టి శ్రీనివాస్, గౌరు చంద్రశేఖర్, మండల కార్యదర్శి గుండా రాములు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రక్షణ హామీల అమలుకు బడ్జెట్ లో 2000 కోట్లు కేటాయించాలి

**– చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్**





**మోత్కూరు, మార్చి 22 (వార్తా వేదిక సూర్య):** చేనేత పరిశ్రమ పరిరక్షణ, ప్రభుత్వ హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో చేనేత రంగానికి 2000 కోట్లు కేటాయించవాల్సి ఉండగా బడ్జెట్ లో కేవలం 258 కోట్లు మాత్రమే కేటాయించి రాష్ట ప్రభుత్వం చేతులు దులుపుకుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. అదివారం మోత్కూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, దాదాపు ఏడాదిన్నర దాటిన నిధుల లేవని సాకుతో నేటికీ అమలు కాలేదన్నారు. (త్రిఫ్ట్) నేతన్న పొదుపు పథకంలో కార్మికులు ప్రతినెల ఆర్ డి (వన్)లో జమచేస్తున్నప్పటికీ,ప్రభుత్వం జమచేయవల్సిన ఆర్.డి. (టూ)లో దాదాపు పది నెలలుగా పెండింగ్ ఉన్నాయని తెలిపారు. చేనేత నూతన పెన్షన్ కోసం నేతన్నలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని,చేనేత కార్మికులు మరణిస్తే చెల్లించవల్సిన ఎక్స్ గ్రేషియా గత కొన్ని సంవత్సరాలు కావొస్తున్న బాధిత కుటుంబాలకు అందడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా చేనేతకు ఇచ్చిన హామీల అమలుకు 2000 కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల చేనేత కార్మిక సంఘం నాయకులు ముషం సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 296
వార్త వేదిక సూర్య
|| యాదాద్రి భువనగిరి సోమవారం, మార్చి 22, 2026 ||




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట మార్చి 22 (వార్త వేదిక సూర్య ) :** పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన మొత్తం 326 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీర్ల అయిలయ్య , ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అవసరమైన వారికి తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**యాదాద్రి భువనగిరి,మార్చి 22 (వార్త వేదిక సూర్య ) :** బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామం రాముని తండాకు చెందిన ధీరావత్ రేణుకకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.37,500 విలువైన చెక్కును మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి అందజేశారు. గతంలో ఆసుపత్రిలో చికిత్స పొందినందుకు ఈ ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ధీరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ మార్చి 22(వార్తా వేదిక సూర్య)** వలిగొండ మండలం ఆరూరు గ్రామం పంచాయతీ పరిధిలోని గంగాపురం 12వ వార్డు లో 10 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్లకు ఎమ్మెల్యే 10 లక్షలు కేటాయించిన సందర్భంగా స్థానిక సర్పంచ్ సుక్క ముత్యాలు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్ల పనులను ప్రారంభించినారు,మీడియా ద్వారా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ గంగాపురం ఆమ్లెట్ కు వేములకొండ రోడ్డునుండి గంగాపురం కాలనీకి సిసి రోడ్లు ఎమ్మెల్యే ద్వారా ఏర్పాటు చేయిస్తానని అన్నారు సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ గంగాపురం బూతుకు 10 లక్షల రూపాయలు సిసి రోడ్డుకు కేటాయించినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. జనరల్ ఫండ్ ద్వారా కూడా ఎమ్మెల్యే ద్వారా నిధులు తెచ్చుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయిస్తానని అన్నారు. 12 వ వార్డు నెంబరు సుంకి ఉమారాణి ఆనంద్ మాట్లాడుతూ 12 వ వార్డు కు 10 లక్షల రూపాయలు కేటాయించినందుకు ఎమ్మెల్యేకి,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ గ్రామ పెద్దలు కొడితల కర్ణాకర్ బాలరాజు అరూరుగ్రామ పెద్దలు గంగపురం కాలనీవాసులు దేశపాక కృష్ణ స్వామి దేశపాక ఊసయ్య దేశపాక స్వామి దేశపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్షం.. అపార నష్టం





**మోత్కూరు, మార్చి 22 (వార్త వేదిక సూర్య ) :** మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాని కి అదే గ్రామానికి కొంపల్లి అంజయ్య చెందిన మూడు ఎకరాల భూమి నేలకొరిగింది. యాసంగి వరి పంట నెలకొన్న. చేతికి వచ్చిన యాసంగి పంట ఆకాల వర్షంతో లక్షలు పెట్టుబడి పెట్టి పంట కోసే సమయానికి పొలం నెలకొ రడంతో రైతు అంజయ్య కన్నీరు మున్నీరయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతు అంజయ్య కుటుంబా న్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంతింటి కల

- మొహబ్బత్ నగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి
- ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శివ యాదవ్





**మహేశ్వరం మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సుర్న గంటి యాదమ్మ,కు మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాజు నాయక్, పాలకవర్గంతో హాజరై మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు గుర్తించి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసిన సందర్భంగా నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందని మొహబ్బత్ నగర్ సుర్న గంటి యాదమ్మ, తెలియజేశారు, మాకు ఇల్లు ఇచ్చిన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కె ఎల్ ఆర్, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి, గ్రామ సర్పంచి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయుసి శాఖ మండల అధ్యక్షుడు శివ యాదవ్, పాల్గొన్నారు.కార్యదర్శి మైథిలి , వార్డ్ సభ్యులు గోడుకొండ్ల అంజయ్య, యాట ప్రవల్లిక, సుర్నాగంటి రాణి, కేతావత్ మంజుల,ఆంగోత్ శ్రీను, కేతావత్ శ్రీనువాస్ ,కొర్ర శోభ, మాజీ ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీకాంత్ రెడ్డి,ఐఎన్టి యుసి మండల్ ప్రెసిడెంట్ జి శివ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు శేఖర్,హేమ్ల నాయక్, ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల గ్రామంలో దైవ సేవలో మరో ముఖ్యమైన ఘట్టంగా యజ్ఞశాల వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి..

- సుద్దాల బ్రదర్స్ మాజీ తెలంగాణ ప్రభుత్వ వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ ప్రభాకర్ తేజ
- హోమశాల నిర్మాణం చేసిన సిబ్బందికి శాలువాతో ఘన సత్కారం

**గుండాల మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** సుద్దాల గ్రామంలో దైవ సేవలో మరో ముఖ్యమైన ఘట్టంగా యజ్ఞశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యాయి. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభిరుచిని ప్రతిబింబిస్తూ, ఈ యజ్ఞశాల నిర్మాణం అత్యంత శ్రద్ధతో, సంప్రదాయ విధానాల ప్రకారం చేపట్టడం విశేషంగా నిలిచింది. భవిష్యత్తులో జరిగే హోమాలు, యజ్ఞాలు, పూజా కార్యక్రమాలకు ఈ యజ్ఞశాల కేంద్రంగా మారనుంది. ఈ సందర్భంగా మాజీ తెలంగాణ ప్రభుత్వ వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, ప్రభాకర్ తేజ ముఖ్యంగా పాల్గొని నిర్మాణ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణంలో వాస్తు శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. యజ్ఞశాల నిర్మాణం సరైన విధానంలో జరగడం ద్వారా ఆధ్యాత్మిక శక్తి మరింత పెరుగుతుందని, భక్తులకు మంచి ఫలితాలు లభిస్తాయని తెలిపారు. యజ్ఞశాల నిర్మాణంలో కృషి చేసిన కార్మికులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి వారి సేవలను గుర్తించారు. వారి కృషి వల్లే ఈ నిర్మాణం సమయానికి పూర్తయ్యిందని నిర్వాహకులు అభినందించారు. ఈ సత్కారం అందరికీ ప్రోత్సాహాన్ని ఇచ్చింది. గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి భావంతో నిండిన వాతావరణంలో కార్యక్రమం నిర్వహించబడింది. యజ్ఞశాల నిర్మాణం పూర్తవడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.




మొత్తంగా సుద్దాల గ్రామంలో యజ్ఞశాల నిర్మాణం పూర్తవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఇది గ్రామ ఆధ్యాత్మిక వికాసానికి నాంది పలికే కార్యక్రమంగా భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇక్కడ జరిగే పూజా కార్యక్రమాలు గ్రామ ప్రజలందరికీ శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాన్ని అందించాలని అందరూ కోరుకుంటున్నారు..

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఇంజ నరేష్



**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుని గా నియామక పత్రానీ ఇంజ నరేష్ కీ అందజేసిన తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామేల్, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హాజరై ఇంజ నరేష్ నీ ప్రామణస్వీకారం చేయించి నియామక పత్రాని అందజేశారు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**- జిల్లా కార్యదర్శి అవిలిమల్లు**



**మోత్కూరు, మార్చి 22 (వార్తా వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అవిశెట్టి అవిలిమల్లును జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో డిసిసి కార్యవర్గం సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవిలిమల్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా అప్పగించిన పదవికి న్యాయం చేయడంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## కేఎల్ఆర్ కృషితో మొహబ్బత్ నగర్ గ్రామంలో హైమాక్స్ లైట్లు

**- గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్**





**మహేశ్వరం, మార్చి 22( వార్తా వేదిక సూర్య ):** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకార ంతో గ్రామ సర్పంచ్ రాజు నాయక్ , ఆధ్వర్యంలో గ్రామంలో పది లక్షల రూపాయ లతో హైమాక్స్ లైట్స్ వేయించడం జరిగింది, సర్పంచ్ , మాట్లాడుతూ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు కె ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామానికి 10 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు సర్పంచ్, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ , ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీనివాస్ రెడ్డి , ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శివ యాదవ్ , కార్యదర్శి మైథిలి వార్డ్ మెంబర్లు గోడుకొండ్ల అంజయ్య, యట ప్రవళిక, సున్నగంటి రాణి, కేతావత్ మంజుల, ఆంగోత్ శ్రీను, కేతవత్ శ్రీనివాస్, కుర్ర శోభ, శ్రీకాంత్ రెడ్డి, మాజీ వాడి సభ్యులు శేఖర్,, హేమ్లా నాయక్, ముజల్ ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయ,తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**